


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 217 | శనివారం 09- ఆగష్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 | ఫోన్ : 9441877695

## బీఆర్ఎస్‌లోకి రాలేదు..

### గువ్వలకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌంటర్



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నేను ఎంపీ కావాలని బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆర్ఎస్పీ పాల్గొని ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా నాకు కాదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఎంపీ టికెట్ ఇచ్చారు అని గువ్వల బాలరాజు పలు ఇంటర్వ్యూల్లో చెప్పాడు.





# ఫోన్ ట్యాపింగ్ మొదటి బాధితుడిని నేనే

- కేసీఆర్ కూతురు, అల్లుడు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు
- మావోయిస్టుల పేరుతో మా ఫోన్లు ట్యాప్ చేశారు
- పార్టీ కార్యాచరణను ముందుగానే తెలిసి భగ్నం చేశారు
- ఎస్ఐబీని కేటీఆర్ సొంత అవసరాలకు వాడుకున్నాడు
- సినిమా వాళ్లు, ప్రొఫెసర్లు, జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు
- రెవెన్యూలో పారదర్శకత లేదు - ఖమ్మం ఎంపీ రూ.7 కోట్లు ఏమయ్యాయి?
- కేసీఆర్ - రేవంత్ రెడ్డి ఇద్దరూ ఒకటే

- బండి సంజయ్

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):**కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. విచారణ అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కువగా తన ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారన్నారు.

"ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి గతంలోనే నోటీస్ ఇచ్చారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో విచారణకు ఆలస్యం జరిగింది. అధికారులు నా ఫోన్ ట్యాపింగ్ వివరాలు చూపెట్టిన తర్వాత నేను షాక్‌కు గురయ్యాను. మావోయిస్టుల ఫోన్ ట్యాపింగ్ చేయాల్సింది నా ఫోన్ ట్యాప్ చేశారు. హరీష్‌రావు, రేవంత్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. వావి వరసలు లేకుండా ఫోన్ ట్యాప్ చేశారు. కేసీఆర్ కుమార్తె కవిత, అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారు" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

నా దగ్గర ఉన్న రిపోర్ట్ ఇచ్చాను. సిట్ అధికారులు చెప్పిన విషయాలను విని షాక్‌కు గురయ్యా.. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ కార్యాచరణను ముందుగానే సమాచారం తెలుసుకుని భగ్నం చేసేవారు.

## ఆ భయంతోనే బీజేపీ మమ్మల్నీ రాష్ట్రపతిని కలవనివ్వడం లేదు

### పొన్నం ప్రభాకర్



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):**రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా చెప్పినట్లుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే బీజేపీకి భయం పట్టుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అందుకే మేము అపాయింట్మెంట్ కోరి 10 రోజులు అవుతున్నా రాష్ట్రపతిని కలవనివ్వ లేదని ఆరోపించారు.

## సాయంత్రంలోపు చంపేస్తాం...

### •ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్



## ఆ 665 పేజీల నివేదిక ఇవ్వండి

### సీఎస్‌తో హరీశ్ భేటీ



కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రభుత్వానికి పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికను తమకు ఇవ్వాలని సీఎస్ రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు. ఈ మేరకు శుక్రవారం సీఎస్‌తో సమావేశమయ్యారు హరీశ్. స్వల్ప సమయం పాట మాత్రమే సీఎస్‌తో భేటీ అయిన హరీశ్.. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఏదైతే 665 పేజీల నివేదిక ఇచ్చిందో దాన్ని తమకు ఇవ్వాలని కోరారు.

## ప్రైవేటు రంగంలోని డ్రైవర్లను సైతం రేవంత్ నట్టేట ముంచారు: కేటీఆర్

- 20 నెలల్లోనే అన్ని వర్గాలను మోసగించిన రేవంత్ ప్రభుత్వం
- రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని బంద్ చేసిన కాంగ్రెస్ సర్కార్!
- రైతు బీమా నుంచి డ్రైవర్ల బీమా దాకా అన్ని పథకాలకూ తాళం వేసిన రేవంత్
- బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన: కేటీఆర్ హెచ్చరిక



## దొంగ ఓట్లతోనే బీజేపీ గెలిచింది: రాహుల్ గాంధీ



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):**ఎన్నికల సంఘం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓటర్ జాబితా అవకతవకలతోనే 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని.. ఈ విషయాన్ని మేం ప్రూవ్ చేశామని సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ బీజేపీతో కుమ్మక్కైందని.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఓడించేందుకు బీజేపీ, ఈసీ అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఈసీ, బీజేపీ అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. ఓట్ చోరీకి నిరసనగా కర్నాటక రాజధాని బెంగుళూరులో శుక్రవారం ఓట్ థెఫ్ట్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఓటర్ జాబితాలోని అవకతవకలను, అక్రమాలను మేం లేవనెత్తుతుంటే.. తప్పులు బయటపడొద్దని ఎన్నికల సంఘం తమ అధికారిక వెబ్ సైట్ క్లోజ్ చేసుకుంటుందని విమర్శించారు.

## మరోసారి వాటి మీద చేయి వేస్తే ఊరుకోను..

### వైఎస్ షర్మిల హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశఆరు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'వైసీపీ మీదున్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపించడం కరెక్ట్ కాదు.



## కాళేశ్వరం ప్రాజెక్టులో 30 శాతం తినేశారు

- కేసీఆర్ కుటుంబం 'డాన్‌ల కంపెనీ'గా మారింది: ఢిల్లీలో కూతురికి పెద్ద దుకాణం
- లిక్కర్ దందా కేటీఆర్ బావమరిది నుంచి సంతోష్ వరకు సాగుతోంది
- బీజేపీ దొంగలు, గాంధీ బొమ్మ తీసేయాలనుకోవడం ప్రమాదకరం: గాంధీ కుటుంబమే దేశాన్ని కాపాడగలదు

- జగ్గారెడ్డి



## కమీషన్ల కోసమే కాళేశ్వరం : మంత్రి పొంగులేటి

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు.



## మాతో టచ్‌లో ఆరుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు

### బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎఎస్‌కు చెందిన ఆరుగురు మాజీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నట్టు బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు చెప్పారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని, ఈ నెల 10వ తేదీన గువ్వల బాలరాజు పార్టీలో చేరతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసుకునే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. రానున్న రోజుల్లో చాలా మార్పులు ఉంటాయని, చాలా మంది పార్టీలో చేరతారని అన్నారు.




## నేను ఎంపీ కావాలని బీఆర్ఎస్‌లోకి రాలేదు..
## గువ్వలకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి

నేను ఎంపీ కావాలని బీఆర్ఎస్‌లోకి రాలేదు. కేసీఆర్ ఆలోచనా విధానం, ఉద్యమించి తెలంగాణను సాధించిన విధానం, కేవలం 10 ఏండ్లలోనే బంగారు తెలంగాణగా మార్చిన విధానం నచ్చి పార్టీలోకి వచ్చాను అని ఆర్ఎస్పీ స్పష్టం చేశారు.

నాకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవి ఇస్తానని రేవంత్ రెడ్డినే ఓ వేదికపై చెప్పాడు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి కూడా ఇస్తానని చెప్పాడు. కానీ నేను ఆ పదవులకు ఆశ పడలేదు. కేసీఆర్‌కు మాట ఇచ్చాను. ఆ పార్టీ వెంబడే నడుస్తానని చెప్పాను. అధికారం లేకున్నా కేసీఆర్ వెంటే ఉంటానని చెప్పాను. నేను ఎంపీ టికెట్ అడగలేదు. దానికి సాక్ష్యం గువ్వల బాలరాజు కూడా. పదవుల కోసం ఎప్పుడూ పాకులాడలేదు. అణిచివేయబడ్డ వర్గాల కోసం, వారి బాగు కోసం వచ్చాను. కేసీఆర్ సీఎం అయితేనే ఈ వర్గాలకు న్యాయం జరుగుతంది. మంత్రి, ఎంపీ పదవుల కోసం రాలేదు. ఏడు సంవత్సరాల ఐపీఎస్ పదవి ఉండగానే వచ్చాను. ఇతర రాష్ట్రాల్లో నా మిత్రులు డీజీపీలుగా ఉన్నారు. ఒక వేళ సర్వీసులో ఉంటే నాకు కూడా డీజీపీ హోదా వచ్చేది. నేను డీజీపీ అయితే నాకేం లాభం.. నా స్వార్థం కోసం కాదు.. బలహీన వర్గాల ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చాను. బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ అంతా ఇక్కడే ఉన్నది. పార్టీలు అంటే ఫ్లెక్సీల మీద ఫొటోలు కాదు, డీపీలు పెట్టుకోవడం కాదు, స్టేటస్ కాదు.. ఆది నాయకుడి వెంబడి నిలబడే వ్యక్తే నిజమైన కార్యకర్త. పదవులు ఇవ్వలేదని అలిగిపోయే వాడు కార్యకర్త కాదు అని గువ్వల బాలరాజుకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చురకలంటించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో 30 శాతం తినేశారు



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి మరోసారి బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల లోపాలు, అవినీతి, లిక్కర్ దందాలు, భూ కబ్జాలు అంటూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. మీడియాతో మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించామని చెబుతారు. అందులో కనీసం 30 శాతం అంటే 30 వేల కోట్లు తినేశారు. హరీష్ రావు అందుకే ప్రాజెక్టు దగ్గరే పడుకున్నాడు. దమ్ముంటే ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలి," అని జగ్గారెడ్డి అన్నారు.

"మీరు దొంగలు.. మాపై నిందలు వేస్తారా? మీ పార్టీలా మేము ప్రైవేటు కంపెనీ అనుకున్నామా? ఔటర్ రింగ్ రోడ్ లీజుకు ఇచ్చి దాంట్లో డబ్బులు కొట్టారు. అప్పుల్లో కూడా కమిషన్లు వసూలు చేశారు. ఇలాంటి దందా ఎవడు చేయడు.. కానీ మీరు చేశారు," అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కేసీఆర్ కూతురు ఢిల్లీ లో పెద్ద దుకాణం తెరిచింది. కేజ్రీవాల్ కథ ముగిసిపోయింది. కేసీఆర్ కుటుంబం మొత్తం డాన్‌ల కంపెనీ అయింది. మిగిలింది ఏమీ లేదు.. చెరువులు కూడా మింగేశారు," అని వ్యాఖ్యానించారు.

"లిక్కర్ దందా పెద్దమ్మ గుడి కమాన్ నుంచి మాదాపూర్ దాకా రాత్రి రెండు గంటల వరకు సాగుతోంది. నేను పోలీసులను అడిగితే అది కేటీఆర్ బామ్మర్ది దందా అంటున్నారు. రోడ్డుకి లెఫ్ట్ కేటీఆర్ బావమరిది, రైట్ సంతోష్ సుట్టాలు.. ఇది ఏమి దందా? మొగోడివైతే స్పందించు ప్రభాకర్ రెడ్డి," అంటూ కౌంటర్ వేశారు. "రేవంత్ రెడ్డిని ఎంతగా వేధించారు. జగ్గారెడ్డి, రేవంత్ ఇద్దరమూ కేసీఆర్ కుట్రల బాధితులమే. రేవంత్ బెడ్‌రూం వరకు పోలీసులు చొరబడ్డారు. ఇది ఏ స్థాయి దౌర్జన్యం చెప్పండి. కానీ రేవంత్ మాత్రం మిమ్మల్ని కొడుతున్నాడా? తిడుతున్నాడా?" అంటూ ప్రశ్నించారు.

"బీజేపీ వాళ్ల మాటలు పట్టించుకోవద్దు. గాంధీ కుటుంబం మాత్రమే దేశ మత సామరస్యాన్ని కాపాడుతుంది. కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్. వాళ్లది బ్లాక్ మెయిల్ దందా," అంటూ కేంద్రంపై మండిపడ్డారు.


## బండి సంజయ్‌కి డెడ్‌లైన్.. 48 గంటల్లో సారీ చెప్పాలని కేటీఆర్ డిమాండ్



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసు లో విచారణ అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని.. 48 గంటల్లో క్షమాపణ చెప్పాలని బండి సంజయ్‌ని డిమాండ్ చేశారు. లేకపోతే లీగల్ నోటీసులు పంపిస్తా అని హెచ్చరించారు. బండి సంజయ్ నిర్లక్ష్యంతో చేసిన వ్యాఖ్యలు ఈసారి హద్దుమీరాయి అని పేర్కొన్నారు. రాజకీయ ఉనికి కోసం ఇంకెన్నాళ్లు ఇలా రోడ్లపై చౌకబారు విమర్శలు చేస్తారని సీరియస్ అయ్యారు. ఇంటెలిజెన్స్ విభాగంపై బండి సంజయ్‌కు కనీస పరిజ్ఞానం లేదని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎలా కొనసాగుతున్నారో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బాధ్యత కలిగిన కేంద్ర మంత్రిగా పనిచేయడం అంటే ఢిల్లీ బాసుల చెప్పులు మూసినంత ఈజీ కాదని.. బండి సంజయ్‌కి ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కేవలం తనకు రాజకీయ ప్రాధాన్యత దక్కకపోవడంతోనే, కేవలం వార్తల్లో నిలవాలని తనకు అలవాటైన చౌకబారు వీధి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. ఇంటెలిజెన్స్ విభాగం ఏం చేస్తుందో.. ఎలా పని చేస్తుందో కూడా బండి సంజయ్‌కి అవగాహన లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలు అన్నీ నిరూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే.. చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

## సింగూరు ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బందీ లేదు: ఈఎన్‌సీ జనరల్



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుపై డ్యామ్ సేఫ్టీ అధికారులు నివేదిక ఇచ్చిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు, డ్యామ్ కట్ట నాణ్యతను పరిశీలించారు. నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజినీర్ అంజద్ హుస్సేన్, ఈఎన్‌సీ ఆపరేటింగ్, మెయింటెనెన్స్ శ్రీనివాస్, చీఫ్ ఇంజినీర్ సెంట్రల్ డిజైన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితరులు ప్రాజెక్టు నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఈఎన్‌సీ జనరల్ మాట్లాడుతూ ప్రాజెక్టుకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. టెంపరరీ మరమ్మతులకు నిధులు కేటాయించామని, సింగూర్ ప్రాజెక్టు డేంజర్ జోన్‌లో లేదని తెలిపారు. వేసవిలో పూర్తి స్థాయి మరమ్మతులు చేస్తామన్నారు. నీరు బేస్ లెవెల్‌కు తగ్గే వరకు ఏమీ చేయలేమన్న ఆయన.. ప్రాజెక్టులో స్టోరేజీ ఎక్కువగా లేకుండా చూస్తామన్నారు.

## ప్రైవేటు రంగంలోని డ్రైవర్లను సైతం రేవంత్ నట్టేట ముంచారు: కేటీఆర్

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు.

మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటుంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటుంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటుంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీఆర్ హెచ్చరించారు.

## మాతో టచ్‌లో ఆరుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు : బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎఎస్‌కు చెందిన ఆరుగురు మాజీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నట్టు బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు చెప్పారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని, ఈ నెల 10వ తేదీన గువ్వల బాలరాజు పార్టీలో చేరతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసుకునే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. రానున్న రోజుల్లో చాలా మార్పులు ఉంటాయని, చాలా మంది పార్టీలో చేరతారని అన్నారు. చాలా మంది నాయకులు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. అందరు నాయకులనూ కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. రేవంత్‌కు బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే చిత్తశుద్ధి లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రైమ్ మినిస్టర్ అయ్యేది లేదని, బీసీలకు ఇచ్చేది లేదని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తుందని చెప్పారు.

## ఆ 665 పేజీల నివేదిక ఇవ్వండి: సీఎస్‌తో హరీశ్ భేటీ

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రభుత్వానికి పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికను తమకు ఇవ్వాలని సీఎస్ రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు. ఈ మేరకు శుక్రవారం సీఎస్‌తో సమావేశమయ్యారు హరీశ్. స్వల్ప సమయం పాట మాత్రమే సీఎస్‌తో భేటీ అయిన హరీశ్.. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఏదైతే 665 పేజీల నివేదిక ఇచ్చిందో దాన్ని తమకు ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉంచితే, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.' ఊరు, పేరు మార్చి అంచనాలు మించి కట్టిన ప్రాజెక్టు కూలిందని, కాశేళ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం పేర్కొంది దీనిలో భాగంగా ఆ నివేదికను అసెంబ్లీలో పెట్టకముందే పరిశీలించాలనే యోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ముందుగా ఆ నివేదికను తీసుకుని అసలు కమిషన్ ఏం చెప్పింది అనే అంశాన్ని అధ్యయనం చేయాలని బీఆర్ఎస్ భావనగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎటువంటి అవకతవకలు జరగలేదని చెబుతున్న బీఆర్ఎస్.. అది కాంగ్రెస్ కమిషన్ అంటూ కూడా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

## ఆ భయంతోనే బీజేపీ మమ్మల్నీ రాష్ట్రపతిని కలవనివ్వడం లేదు: పొన్నం ప్రభాకర్

**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా చెప్పినట్లుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే బీజేపీకి భయం పట్టుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అందుకే మేము అపాయింట్మెంట్ కోరి 10 రోజులు అవుతున్నా రాష్ట్రపతిని కలవనివ్వ లేదని ఆరోపించారు. శుక్రవారం జాతీయ మీడియాతో మాట్లాడిన పొన్నం ప్రభాకర్.. రాష్ట్ర ముఖ్యమంత్రి, కెబినెట్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా ఢిల్లీలో ఎదురు చూసినా రాష్ట్రపతి ఎందుకు అపాయింట్ మెట్ ఇవ్వలేరన్నారు. ఇకనైనా ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం కిషన్ రెడ్డి మానుకోవాలన్నారు. ముందు కిషన్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల బిల్లును చదవాలన్నారు. మేము మత ప్రాతిపదికన ఎక్కడ రిజర్వేషన్లు ఇవ్వలేదన్నారు.

బీజేపీ డబుల్ స్టాండర్డ్:తెలంగాణ బీజేపీకి ఇప్పుడు బీసీ బద్ధ వ్యతిరేకి రామచందర్ రావు అధ్యక్షుడు అయ్యారు. కానీ అంతకు ముందు కిషన్ రెడ్డే రాష్ట్ర బీజేపీకి అధ్యక్షుడుగా ఉన్నారని ఆయన హాయంలో రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లులకు బీజేపీ మద్దతు ఇచ్చి ఇప్పుడు ఢిల్లీలో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇది బీజేపీ డబుల్ స్టాండర్డ్ కు నిదర్శనం అన్నారు. బీసీలకు మేలు చేయాలని చూసినప్పుడల్లా అడ్డుపడటం బీజేపీకి పరిపాటిగా మారిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. మండల్ కమిషన్ తీసుకువస్తే కమండల్ పేరుతో ఆపారని, సెంట్రల్ యూనివర్సిటీల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సోనియా గాంధీ గతంలో ప్రయత్నిస్తే యూత్ ఫర్ ఈక్వాలిటీ పేరుతో అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇప్పుడు ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

## సాయంత్రంలోపు చంపేస్తాం..
### ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. హైదరాబాద్‌లోనే ఉన్నాం.. సాయంత్రం వరకు చంపేస్తామని అంటూ గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేసి హెచ్చరించారు. ఎవరు కాపాడుతారో చూద్దామంటూ వార్నింగ్ ఇచ్చారు. ఇలా రఘునందన్ రావుకు బెదిరింపు కాల్ రావడం ఆరోసారి.. ఇవాళ కూడా బెదిరింపు కాల్ రావడంతో బీజేపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే రఘునందన్ రావు మారోసారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గతంలోనూ ఛత్తీస్ గఢ్‌లో 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టుల పేరుతో హెచ్చరించారు. గతంలోనూ హైదరాబాద్‌లోనే మా టీమ్ ఉందని మరికాసేపట్లోనే నిన్ను చంపేస్తాం అంటూ రెండు వేర్వేరు నంబర్ల నుంచి అగంతకులు కాల్స్ చేశారు. గత కొన్ని రోజులుగా బెదిరింపు కాల్స్ రావడం చూస్తే.. అదును కోసం అగంతకులు ఎదురుచూస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చాలా సార్లు కాల్ వచ్చింది ఏం కాదులే అని నిర్లక్ష్యం వహించినప్పుడు ఏదైనా చేయాలని చూస్తున్నారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే రఘునందన్‌రావుకు చేసేది తీవ్రవాదులా? ఇంకా ఎవరైనానా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సారి 9404348431 నెంబర్ నుంచి బెదిరింపు కాల్ వచ్చినట్లు సమాచారం.

## మరోసారి వాటి మీద చేయి వేస్తే ఊరుకోను.. వైఎస్ షర్మిల హెచ్చరిక



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశఆరు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'వైసీపీ మీదున్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపించడం కరెక్ట్ కాదు. వైసీపీకి వైఎస్ఆర్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఆ మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన.. వైఎస్ఆర్ వారి సొత్తు కాదు. వైఎస్సార్ అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా – నిర్దేశం చేసిన వ్యక్తి. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి. ఇంతటి ప్రజాభిమానం కలిగిన నాయకుడికి నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా? ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా? ఇదెక్కడి దిక్కుమాలిన చర్య?' అని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతేకాదు.. 'నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గం. ఈ చర్యను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. ఇది కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత మరణం తర్వాత గాంధీ సెంటర్ వద్ద నాటి ప్రభుత్వం అక్కడ వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది.వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోండి. మాకేం అభ్యంతరం లేదు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయి వేస్తే చూస్తూ ఊరుకునేది లేదు. కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వైసీపీ కి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయండి. లేకుంటే ఉద్యమం తప్పదని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం' అని షర్మిల డిమాండ్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ మొదటి బాధితుడిని నేనే: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరు కూడా నార్మల్ కాల్ మాట్లాడుకోలేదు. వాట్సాప్ కాల్, సిగ్నల్ ద్వారానే మాట్లాడుకునే వారు. మావోయిస్టుల లిస్ట్‌లో మా పేర్లు పెట్టి మా ఫోన్లు ట్యాప్ చేశారు. వేలాది ఫోన్లు ట్యాప్ చేశారు. అక్కడ లిస్ట్ అంతా ఉంది..

ఎస్ఐబీను సొంత అవసరాలకు కేటీఆర్ వాడుకున్నారు. కేసీఆర్ దగ్గర పనిచేసిన మంత్రుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. సినిమా వాళ్లు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గ్రూప్–వన్ పేపర్ లీకేజీ ఆందోళన సమయంలో పోలీసులు ముందుగానే మా ఇంటికి పోలీసులు వచ్చారు. గ్రూప్–వన్ లీకేజీ కేసు విచారిస్తున్న జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులు ఫాల్తు గాళ్ళు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిని కాపాడే ప్రయత్నం చేస్తుంది.

వ్యాపార లావాదేవీలు చేసిన పెద్ద వ్యాపారుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేశారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి దగ్గర పట్టుకున్న రూ.7 కోట్లు ఎక్కడ?. రూ.20 కోట్లు పట్టుకున్న దగ్గర రెండు కోట్లు మాత్రమే చూపించారు. రేవంత్ రెడ్డి ఎందుకు ఈడీకి లేఖ రాయడం లేదు. సిట్ అధికారులు నిజాయితీ గల వారు. సిట్ అధికారుల మీద అనుమానం లేదు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద అనుమానం ఉంది. కేసీఆర్, రేవంత్ ఇద్దరు ఒక్కటే.

## కమీషన్ల కోసమే కాళేశ్వరం : మంత్రి పొంగులేటి



**న్యూస్ డెస్క్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## దొంగ ఓట్లతోనే బీజేపీ గెలిచింది : రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి



మహారాష్ట్రలో ముందుగా పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి అధిక సీట్లు దక్కాయి. లోక్ సభ ఎన్నికలు జరిగినా నాలుగు నెలల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఫలితాలు తారుమారు అయ్యాయి. ప్రిపోల్స్, ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ తప్పాయి. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన ఇండియా కూటమి.. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసింది. నాలుగు నెలల్లోనే ఇండియా కూటమికి ఇంతలా ఎందుకు ఢీలా పడిందనే దానిపై మేం అంతర్గత విచారణ చేశాం. ఈ విచారణలో మాకు షాకింగ్ విషయాలు తెలిశాయి.

మహారాష్ట్ర లోక్ సభ, పార్లమెంట్ ఎన్నికల మధ్య గ్యాప్ కేవలం నాలుగు నెలలు మాత్రమే. ఈ నాలుగు నెలల వ్యవధిలోనే కొత్తగా కోటీ ఓటర్లు నమోదు అయ్యారు. నిశీతంగా పరిశీలిస్తే ఇవన్నీ ఫేక్, బోగస్ ఓట్లని తేలింది. ఇలా ఎన్నికల్లో అక్రమాలు చేసి బీజేపీ విజయం సాధించిందని తెలిపారు రాహుల్ గాంధీ. కర్నాటక లోక్ సభ ఎన్నికల్లో కూడా అవకతవకలు జరిగాయని.. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో 1.50 వేల ఫేక్ ఓట్లు చేర్పించారని ఆరోపించారు. ఒక సింగల్ బెడ్ రూమ్ ఇంట్లోనే 40 మందికి పైగా ఓటర్లు ఉన్నారని.. ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. కాషాయ పార్టీ భావజాలం భారత రాజ్యాంగానికి విరుద్ధమని.. ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు.

# సిపిఐ(ఎం) సీనియర్ నాయకులను పరామర్శించిన తమ్మినేని వీరభద్రం



**వైరా, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం, పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి గురువారం రాత్రి వైరా మునిసిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. పలువురు పార్టీ సీనియర్ నాయకుల స్వగృహాలకు వెళ్లి వారి యోగక్షేమాలు, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైరా పట్టణ నివాసి పార్టీ సీనియర్ నాయకులు దుళిపాళ్ళ వెంకటేశ్వర్లను పరామర్శించారు. ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు వయోభారం, అనారోగ్యంతో బాధపడుతూ ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా పార్టీ పట్ల అత్యంత నిబద్ధతతో ముఖ్యమైన కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ప్రతి రోజూ నవతెలంగాణ పత్రికను పూర్తిగా చదువుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకుంటున్నారు. అనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామం నివాసి అమరజీవి కామ్రేడ్ సంక్రాంతి మధుసూదన్ రావు సోదరుడు పార్టీ సీనియర్ నాయకులు సంక్రాంతి కృష్ణమూర్తి స్వగృహానికి వేళ్ళి పరామర్శించారు. సంక్రాంతి కృష్ణమూర్తి అనారోగ్యంతో బాధపడుతున్నారు. సంక్రాంతి మధుసూదన్ రావు మరణానంతరం తీవ్ర మనోవేదనకు గురైయ్యారు. అనారోగ్యానికి వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. తమ్మినేని వారితో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో తమ్మినేని వెంట పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, వైర పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, ఇమ్మడి వీరభద్రం, కిన్నెర మోతి, పింగలి రామారావు, పల్లెబోయిన కృష్ణ సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కత్తి పోటులో గాయపడిన సుదర్శన్‌కి దయాకర్ రెడ్డి పరామర్శ



**ఏదులాపురం, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** సాయిగణేష్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువకుడు మెడికంటి రాజవర్ధన్ రెడ్డి అలియాస్ అర్జున్ రెడ్డి మద్యం మత్తులో గురువారం రాత్రి ఆ కాలనీ సెక్రటరీ మెరుగు భాస్కర్‌తో అకారణంగా వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఆ గొడవను ఆపాలని ప్రయత్నించిన సుదర్శన్‌పై రాజవర్ధన్ రెడ్డి కత్తితో పొట్టపై, వీపుపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సుదర్శన్‌కు తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన సుదర్శన్‌ను శుక్రవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.

# పాలస్తీనా ర్యాలీల వెనుక అసలైన ఆజెండా ఏంటి?

**▶▶ విదేశీ సంఘటనలపై ర్యాలీలు -స్థానిక సమస్యలపై మౌనం ఎందుకు? ▶▶ విద్యార్థులను రాజకీయ ఆయుధాలుగా మార్చే ప్రమాదకర దిశ ▶▶ మానవతా విలువలు కాదు .. ఇది ఓ రాజకీయ నాటకమే ▶▶ దేశ సేవ అంటే విదేశీ వాదనలకోసం కాదు - దేశ భద్రత కోసమే ▶▶ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం పట్టణంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు, విద్యా సంస్థల యజమానులు, డాక్టర్లు, లాయర్లు, వివిధ సంఘాలవారు కలిసి ఎంతో వైభవంగా పాలస్తీనా మద్దతుతో ఓ మానవతా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. వీధులు నినాదాలతో మార్మోగాయి, విద్యార్థుల చేతుల్లో జెండాలు, పోస్టర్లు. మానవతా విలువల పేరుతో ఈ మహా ప్రదర్శన జరిగినా, ఇది నిజంగా మానవతా పరమార్థానికేనా? దేశానికి శత్రువుగా ఉన్న వారికి మద్దతు పలికే చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రశ్నించారు.

**స్థానిక సమస్యలపై ఎందుకీ మౌనం?**

పాలస్తీనా గురించి మాట్లాడే నాయకులు, ఖమ్మం జిల్లా లోనూ, రాష్ట్రంలోనూ జరుగుతున్న వైద్య దోపిడీపై, డ్రగ్ మాఫియా గుట్టలపై, ప్రభుత్వ వైద్యం పతనంపై ఒక్క మాటైనా మాట్లాడారా? గ్రామీణ యువత డ్రగ్ మాఫియాల బలిగా మారుతున్నప్పుడు – ఎక్కడ ఉంది విద్యార్థి సంఘాల గళం? సొంత సమస్యలపై నోరు విప్పని వారు, విదేశీ ఇష్యూలపై మాత్రమే ఎందుకు నినాదాలు పెడుతున్నారు?

**విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నరా?**

ఈ ర్యాలీలో విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుండి తీసుకురావడం, తల్లిదండ్రుల అనుమతికి భిన్నంగా వారికి జెండాలు పట్టించి ర్యాలీలో నడిపించడం – ఇదెంత దుర్మార్గం? విద్యార్థుల సమయాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం తాకట్టు పెట్టడం, ఒక బాధ్యతాయుత సమాజానికి తగినదేనా? బాల్యంలోనే విదేశీ రాజకీయాల్లోకి లాగడం ఎంత ప్రమాదకరమో అంతగా గుర్తించడంలేదు.

ఇది మానవతా ఉద్యమమా, మత రాజకీయమా?

ఈ ర్యాలీలకు నాయకత్వం వహించిన పక్షాలు, హమాస్ ఉగ్రవాద దాడులను ఖండించలేకపోయారు. భారత దేశంపై విరోధాన్ని, ప్రధాన మంత్రిపై ద్వేషాన్ని ఎగబెట్టే వేదికగా పాలస్తీనా పేరును ఉపయోగించడమేగానీ, నిస్వార్థ మానవతా సంఘీభావం కనిపించలేదు. పాలస్తీనా గతంలో భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న పాకిస్తాన్‌కు మద్దతిచ్చినప్పుడు వీరు ఎక్కడ దాగి ఉన్నారు?

**ఇజ్రాయెల్ మద్దతు–మరచిపోలేని స్నేహబంధం**

1971లో బంగ్లాదేశ్ యుద్ధంలో, 1999 కార్గిల్ యుద్ధంలో, పుల్వామా దాడి తర్వాత –ఇజ్రాయెల్ మాత్రమే భారత్ పక్షంగా నిలిచింది. అత్యాధునిక సాంకేతికత, రక్షణ వ్యవస్థల్లో సహకరించింది. అదే సమయంలో పాలస్తీనా మాత్రం మౌనంగా ఉండి, పాకిస్తాన్‌కు పరోక్ష మద్దతు తెలిపింది. అలాంటి దేశం కోసం ర్యాలీ చేయడమే దేశభక్తిగా భావించాలా?

నిజమైన మానవతా ఉద్యమానికి దారి అదే కాదు

జవాన్ల రక్త తర్పణాన్ని గుర్తుపెట్టుకుని, దేశ భద్రత కోసం పోరాడే సైనికుల సేవలను గుర్తు చేసుకోవడం, వారిని గౌరవించడం – అదే నిజమైన మానవతా సంఘీభావం. విదేశీ దేశాల రాజకీయాలను మన దేశంలోని ప్రజలకు వినిపించడం ద్వారా ఓ మతపరమైన, రాజకీయ ప్రేరణతో నడిచే డ్రామాని మానవతా ఉద్యమంగా చిత్రీకరించడమంటే, నిజమైన విలువలను అపహాస్యం చేయడమే. అని నెల్లూరి ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్నదమ్ముల అనుబంధం కమనీయం రక్షాబంధనం



**ఖమ్మం ఎడ్యుకేషన్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధన ఉత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు రక్షాబంధన్ తయారీ రాఖీ తయారీ పోటిని నిర్వహించారు గెలుపొందిన తల్లిదండ్రులకు ప్రశంసా పత్రాన్ని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో ఉన్న అన్నా చెల్లెలు అక్క తమ్ముడు ఆయన విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టుకుని మిఠాయిలు తిని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ఉత్సవమని అన్నారు ఇంటి ఆడపడుచు ఆయన చెల్లెలికి అన్న సర్వదా రక్షగా ఉంటానని ప్రతిజ్ఞ చేయడం ఉండాలని కోరుకోవడమే ఈ రక్షాబంధన ఉత్సవమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్షాబంధనం అనేది కుటుంబంలోని అక్క తమ్ముడు అన్నా చెల్లెలు వారి యొక్క అనుబంధాలు ప్రేమలకు గుర్తని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## తెలంగాణ గిరిజన సంఘం విజ్ఞప్తి



**ఖమ్మం బ్యూరో, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఆగస్టు 9 న గిరిజన తెగలు తమ హక్కుల కోసం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది.అందులో భాగంగా తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర , జిల్లాలోని తండాలు, మండల కేంద్రాల్లో ఆగస్టు 9 నుండి 13 వరకు జరుగుతున్న జెండా ఆవిష్కరణలు, ప్రదర్శనల్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి అధికారం రాష్ట్రీయ మంచ్ జాతీయ కమిటీ సభ్యులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని, వారికి ఉన్న హక్కులు క్రమంగా కోల్పోతూ కోట్లాదిమంది నిరాశ్రయులుగా మారుతున్న తరుణంలో గిరిజన హక్కులను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు, గిరిజన హక్కుల సంఘాలు పూనుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించింది. ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గిరిజన తెగలు ప్రపంచ హక్కుల దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చింది, తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం, అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి,గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపు తున్నట్లు తెలిపారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సంరక్షణ చట్టం 2023ను ఆమోదించిందన్నారు. దీనివలన దేశంలో కోట్లాదిమంది గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర మతాల ప్రభావం వలనా తరతరాలుగా గిరిజను కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి, భాష,ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కనుమరుగవుతున్నాయని అన్నారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో చేపట్టబోయే జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేసేందుకు తక్షణం కార్యాచరణ ప్రకటించాలన్నారు.ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు, సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని నియమించలేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంలో గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమం, విద్యా, వైద్యం, ఉపాధి ,అవకాశాలు కల్పించడానికి ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో అన్ని గిరిజన తెగల ప్రజలు కొమరం భీమ్, సేవలాల్ మహారాజ్, ఠాను నాయక్ స్ఫూర్తితో ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# చలో హైదరాబాద్ ను సక్సెస్ చెయ్యండి

## పెన్షనర్ల మహాధర్నా జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై సోమవారం హైదరాబాద్ ,ఇందిరాపార్కులో జరిగే మహాధర్నాలో పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని పెన్షనర్ల జేఏసీ నాయకులు కోరారు. పెన్షనర్ల జేఏసి సమావేశం శుక్రవారం కృషిభవన్ లో ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు తక్షణం చెల్లించాలని, నగదు రహిత హెల్త్ స్కీమ్ సత్వరం అమలుచేయాలని,పెండింగ్ డి. ఆర్. మంజూరు చేసి ఏకమొత్తంలో చెల్లించాలని, పి. ఆర్. సి. తక్షణం ప్రకటించి అమలుచేయాలని పెన్షనర్ల జేఏసిడిమాండ్ చేస్తున్నది.అదేవిధంగా పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేకోపాధ్యాయులకు నోషనల్ ఇంక్రమెంట్లు ఇచ్చి పెన్షనుకు గుర్తించాలని, ఆర్టీసీ లో పెన్షనర్లకు 50%ప్రయాణ రాయితీ ఇవ్వాలని పెన్షనర్ల జేఏసి కోరుతున్నట్లు నాయకులు పరిశపుల్లయ్య,ఎస్ రంగారావు,జెల్లా వెంకటేశ్వర్లు, రాయల రవికుమార్, అనుములసోమయ్య, లక్ష్మీనారాయణ తెలిపారు. సమావేశంలో తిరపతయ్య, సుధాకర్ రావు, కృష్ణయ్య, ఉప్పలయ్య, కోట్యా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే

-ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం టౌన్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ కులస్తులకు పాలకులు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.మున్నూరు కాపు కులస్థుల సమావేశం శుక్ర వారం కృష్ణ నివాసంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు మిగతా బీసీ కులస్తులను కలుపుకొని 42 శాతం రిజర్వేషన్ సాధించేలా కృషి చేయాలన్నారు.మిగతా కులాల సహకారం తో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానమే లక్ష్యం గా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు కూడా మున్నూరుకాపుల కు ఎన్నికల్లో సముచిత స్థానాలు కేటాయించాలని, అప్పుడే ఆయా పార్టీల కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దీనిపై కార్యాచరణ రూపొందించేందుకు త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మూలగుండ్ల శ్రీహరి, ఉప్పు మోహన్ రావు, చౌడవరపు వెంకటేశ్వర్లు, మెంతుల శ్రీశైలం, గీతా వెంకన్న, కనకం జనార్ధన్, మాటేటి రామారావు కనకం భద్రయ్య, మాటేటి నాగేశ్వరరావు, యర్రా అప్పారావు తోట శేఖర్, కోయిల వీరభద్రం, బండి నవీన్, మాటేటి రవి, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



**ఖమ్మం ఎడ్యుకేషన్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతంను భక్తిశ్రద్ధలతో విద్యార్థి విద్యార్థినులు జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. పాఠశాల కరస్పాండెంట్ నీలిమ గారి ఆధ్వర్యంలో విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పూజలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అమ్మవారిని ప్రతిష్టించి, పూలు, పండ్లు, పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు శ్లోకాలు పఠిస్తూ, పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. అనంతరం కరస్పాండెంట్ నీలిమ గారు మాట్లాడుతూ, శ్రావణమాసం అంటేనే పూజల సందడి అని, మహిళలు ఈ నెల అంతా భక్తి భావంతో, పూజలతో ఉపవాసాలు చేస్తారు అని తెలిపారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసుకుంటారని, ఈ వ్రతంలో మహిళలు ముత్తైదువులను పిలిచి వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారని, తమ భర్తలు ఆయురారోగ్యాలతో ఉండాలని వరలక్ష్మీ వ్రతం చేస్తారని తెలియజేసారు. “ వరలక్ష్మీ వ్రతం కేవలం ఒక పూజ మాత్రమే కాదు, అది మహిళల శక్తికి, సంపదకు ప్రతీక. ఈ వ్రతం మహిళలు, విద్యార్థినులకు ధైర్యం, ఆత్మవిశ్వాసం, సకల శుభాలను చేకూరుస్తుంది. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని” తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, “భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో పాఠశాలల పాత్ర ఎంతో కీలకం. వరలక్ష్మీ వ్రతం వంటి పండుగలు విద్యార్థులకు ఆధ్యాత్మిక విలువలను నేర్పుతాయి. విద్యతో పాటు సంస్కారవంతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని” కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం అందరికీ వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలియజేశారు.





# కాంగ్రెస్ మాయమాటలతో గారడి చేస్తుంది

## కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి





**ఖమ్మం బ్యూరో, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో ముంచి, పాలనను గాలికొదిలేసిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలోని అగ్ర ఆర్థిక శక్తుల్లో నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. ఇది రాజకీయ నాయకత్వ సమర్థతకు నిదర్శనమన్నారు. “మోదీ ప్రజల మధ్యకు వచ్చి సేవకుడిగా ఉంటారు, కానీ మన రాష్ట్ర నాయకులకు అధికారమే పరమావధి. వాళ్లకు ‘కుర్చీ ఫస్ట్, ప్రజలు నెక్స్ట్, దేశం లాస్ట్.’ మాకు మాత్రం ‘దేశమే మొదటి ఆదేశం’,” అని అన్నారు.

ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల రుణమాఫీ: ఇప్పటికీ రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని ఆయన అన్నారు.

విద్యార్థుల హాస్టళ్లు: విద్యార్థుల హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం లేకపోవడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

నిరుద్యోగులు: నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం తమ ఊహల్లో విహరిస్తోందని విమర్శించారు.

అంటువ్యాధులు: రైతుల ఎరువుల కొరత, పారిశుద్ధ్య లోపాల వల్ల డెంగ్యూ లాంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, ఖమ్మంలో వారం రోజుల్లోనే నాలుగు మరణాలు సంభవించాయని తెలిపారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నిధుల వినియోగం..ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం మోసం చేసిందని, కేంద్రం నిధులిస్తున్నా రాష్ట్రం అవినీతికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. “ఇళ్లు అనేది కేవలం కల కాదు, ప్రజల హక్కు. దాన్ని ఆలస్యం చేయడం పుణ్యం కాదు,” అని అన్నారు. ప్రజల అసంతృప్తి, భవిష్యత్ ఎన్నికలు.. కాంగ్రెస్ ప్రభుత్వం మసిపూసి మారేడుకాయలు చేసి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజల దుస్థితిపై పాలకులు కనీస అనుభూతి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు, పార్టీ కార్యాలయానికి వచ్చిన పొంగులేటి సుధాకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సత్కరించారు. అనంతరం మహిళా నాయకులు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గేటెల విద్యాసాగర్, గోంగూర వెంకటేశ్వరరావు, దొంగల సత్యనారాయణ, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్రంలోని ప్రతి ఒక్క అక్కా, చెల్లెలికి హృదయపూర్వక రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాఖీ పండుగ అనేది అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, కుటుంబ విలువలను గుర్తుచేసే పండుగ అని పేర్కొన్నారు. ఇవాళ ఉన్న సామాజిక పరిస్థితుల్లో పురుషులంతా మహిళల పట్ల మరింత గౌరవ భావనతో మెలగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, వ్యాపార వాణిజ్య అవకాశాల్లో స్థానం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు (కేసీఆర్) తన పరిపాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్ర స్థాయిలో మహిళల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. మహిళల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక పథకాలను అమలు చేశారని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాల యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించి మహిళల కష్టాన్ని తగ్గించారని, అమ్మఒడి, కేసీఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి వంటి పథకాలతో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడారన్నారు. బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించి మహిళల సాంస్కృతిక విలువలను ప్రోత్సహించటంతో పాటు, మహిళల రక్షణకు షీ టీమ్స్, మహిళా భద్రత విభాగాలను ఏర్పాటు చేశారన్నారు. ఇదే సమయంలో, ఆసరా పెన్షన్ పథకం ద్వారా వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, బీడి కార్మికులుగా పని చేసే మహిళలకు నెల నెలా పెన్షన్‌లు అందించారని పేర్కొన్నారు. ఇలా కేసీఆర్ నేతృత్వంలో నాడు అమలైన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయిని ఈ సందర్భంగా గుర్తు చేసారు.

## డిలైట్ కేఫ్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం టౌన్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం టౌన్ లోని మమత రోడ్డు నందు నూతనంగా నిర్మించిన డిలైట్ కాఫీ సెంటర్ ను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్ వారితో పాటు పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు మహమ్మద్ ఆశ్రిఫ్ 20 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యల్నాటి కోటి, సమీర్, కుక్కల మహేష్, బెల్లంకొండ వాసు, కమతం రామకృష్ణ నాగండ్ల దీపక్ చౌదరి, ఆకాష్ నాయుడు , కాఫీ షాపు యజమాని సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేత కొప్పుల కృష్ణ జట్టు



**ఖమ్మం లీగల్, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** స్వాతంత్ర దినోత్సవ సదర్భంగా జరిగిన క్రికెట్ పోటీలలో వేల్పుల సురేష్ జట్టు పై కొప్పుల కృష్ణ జట్టు విజయం సాధించింది, రేగళ్ల రాకేష్ తనదైనా షైలి లో ఏడు సిక్స్ లు కొట్టి తన ప్రతిభ కనబరిచినాడు. కెప్టెన్ కొప్పుల కృష్ణ గుగ్లీ బౌలింగ్ తో ఐదు వికెట్లు పడగొట్టి స్కోర్ ని కట్టడి చేసి అలరించాడు. జట్టు సమిష్టి కృషి తో ప్రధమ బహుమతి గెలుచుకొన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గెలిచిన వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆటలో ఓడినా సురేష్ జట్టు మనస్సులు గెలుచుకొన్నారు. జట్టులో దారవత్ ప్రసాద్ అద్భుతమైన క్యాచ్ పట్టుకొన్నాడు. కస్ట్రాల్ కంపెని వారి టోపీలు పబ్బతి రాం బ్రహ్మం అందచేశారు. అంపేర్ లుగా బిళ్ళ శ్రీనివాస్ పబ్బతి రాంబ్రహ్మం వ్యవహారించారు. కామెంటరీ మర్రి ప్రకాష్ చేసారు ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ గద్దల. దిలీప్ కుమార్ స్పోర్ట్స్ సెక్రటరీ కే వి వి లక్ష్మి సీనియర్ జాయింట్ సెక్రటరీ మేకల నవీన్ ట్రెజరర్ పొన్నేకంటి నరసింహారావు జూనియర్ న్యాయవాదులు న్యాయవాద క్రీడాకారులు పాల్గొన్నారు.

## బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిరసిస్తున్న సిపిఎం పార్టీ




**కేసముద్రం, 08 ఆగష్టు (కెరటం న్యూస్):** మున్సిపాలిటీలో అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ చాగంటి కిషన్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతం లేకుండా వ్యవహరించకుండా పాలక పార్టీ బిజెపికి తాబేదారుగా మారి బీహార్ రాష్ట్రంలో65 లక్షల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యాన్ని హననం చేయడం అని, ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలందరు మద్దతు తెలియజేయాలన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల. వెంకన్న, అల్పుగొండ. సావిత్ర, నీరుటి. జలంధర్, జల్లే. జయరాజ్, సోమరపు. ఎల్లయ్య, ఇస్లావత్. పతాని, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు